# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 161 బుధవారం 24-04-2024 పేజీలు : 5



విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## కాంగ్రెస్ అధికారంలో ఉంటే జవాన్లపై రాళ్ల దాడులే.. ప్రధాని మోదీ



**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ ప్రధాని మోదీ రాజస్థాన్‌లో పర్యటించారు. టోంక్-సవాయి మాధోపూర్‌లో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూ, కాశ్మీర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఉంటే.. నేటికి అక్కడ జవాన్లపై రాళ్ల దాడులు జరిగేవని అన్నారు.ప్రజలు మెచ్చిన బీజేపీ పార్టీ సరిహద్దులో అధికారంలో ఉంది కాబట్టి ప్రస్తుతం అక్కడ సుస్థిరతను తీసుకు వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే మన సైనికులకు వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలు అయ్యేది కాదని.. దేశంలో బాంబు పేలుళ్లు జరిగేవని.. రాజస్థాన్ వరుస పేలుళ్ల నిందితులను కాంగ్రెస్ కాపాడి పాపానికి పాల్పడిందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉంటే అవినీతికి కొత్త మార్గాలు వెతుక్కునేదని.. కాంగ్రెస్ హయాంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు రాజస్థాన్ నెంబర్ 1 స్థానంలో ఉందని విమర్శించారు. అలాగే తనకు దేశ ప్రజలందరి ప్రేమ, ఆశీస్సులు, ఉత్సాహం లభించాయని ప్రధాని మోదీ అన్నారు. "ఈ రోజు హనుమాన్ జయంతి శుభ సందర్భం, ప్రతి ఒక్కరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రధాని మోడీ తెలిపారు.

## ఈ ధమా బుస్సు నేత ఎక్కడికి పారిపోయినా పట్టుకొస్తా: ఆముదాలవలసలో చంద్రబాబు ఫైర్



**శ్రీకాకుళం:**శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో నిర్వహించిన టీడీపీ ప్రజాగళం సభకు పార్టీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ, ప్రజాగళం అని పిలుపునిస్తే జన సముద్రం ఆవిష్కృతమైందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు కదం తొక్కుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఇక్కడున్న ధమా బుస్సు నేత పనైపోయిందని ఎద్దేవా చేశారు. అతని ఆటలు, వేషాలు, డ్రామాలు ఇక 19 రోజులేనని అన్నారు. "మనం కొట్టే దెబ్బకు ఈ ధమా బుస్సు ఎమ్మెల్యే ఒడిశాకు పారిపోతాడు. పారిపోయినా పట్టుకొస్తా. చేసిన పాపాలు, తప్పులు అతడ్ని వదిలిపెట్టవు, వెంటాడతాయి. ఇలాంటి వ్యక్తిని ప్రజాకోర్టులో శిక్షించాలా, వద్దా? ఇతడు చేసినవి ఒకటి కాదు, రెండు కాదు... ఇలాంటి వాడు స్పీకర్ పదవికి అర్హుడా? ఒక అసమర్థ స్పీకర్ ఆ ముఖ్యమంత్రి ఏం చెబితే అది చేశాడు. అతడొక సైకో... ఇతడు కూడా ఒక సైకోలా తయారయ్యాడు. అసెంబ్లీని అప్రదిష్ఠపాల్జేసిన దుర్మార్గుడు ఈ ధమా బుస్సు ఎమ్మెల్యే. నా రాజకీయ జీవితం వయసు 40 ఏళ్లు. 14 ఏళ్లు సీఎంగా, 15 ఏళ్లు విపక్ష నేతగా ఉన్నాను కానీ... ఇంత పనికిమాలిన దద్దమ్మను నా జీవితంలో చూడలేదు. గౌరవం లేని వ్యక్తి... పూర్తిగా అవినీతిపరుడు. ఈ తమ్మినేని ఆముదాలవలసను ఊడ్చేశాడా, లేదా? ఏ పని జరగాలన్నా బంగారు కానుకలు సమర్పిస్తేనే ఆయన ఇంట్లో దేవతలు కనికరిస్తాయి! నాగావళి, వంశధార నదుల్లో ఇసుక విశాఖపట్నం వెళుతోంది. ఈ ఇసుక దొంగ ఎవరు? బదిలీల్లో కూడా స్థాయిని బట్టి లక్ష నుంచి పది లక్షల వరకు రేట్లు ఫిక్స్ చేసి వ్యాపారం చేసే పరిస్థితికి వచ్చాడు. చెప్పేవన్నీ నీతులు... చేసే పనులన్నీ బూతులు... ఇంత దుర్మార్గమైన వ్యక్తిని నా జీవితంలో చూడలేదు. మళ్లీ చెబుతున్నా... నా దృష్టిలో పడిన వాడ్ని నేను అంత తేలిగ్గా వదిలిపెట్టను. ఇక, ఇక్కడ కూన రవికుమార్ ఉన్నారు... ఆముదాలవలస బుల్లెట్! ఇవాళ ప్రజా ఉత్సాహాన్ని చూస్తుంటే నాకే కళ్లు తిరుగుతున్నాయి! ఇక్కడికి 45 ఏళ్లుగా చాలాసార్లు వచ్చాను... ఎప్పుడూ చూడని స్పందన కనిపిస్తోంది. దీనికి కారణం ప్రభుత్వంపై వ్యతిరేకత... ఎప్పుడెప్పుడు కసిదీర్చుకోవాలని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు.

# సస్పెన్స్.. ఆ మూడు స్థానాల్లో అభ్యర్థులెవరు..?



**హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్‌లో మూడు స్థానాల్లో ఎంపీ అభ్యర్థులపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. సస్పెన్స్ కొనసాగుతున్నప్పటికీ అభ్యర్థులు మాత్రం సమయం లేదు మిత్రమా అంటూ నామినేషన్ వేసేశారు. కరీంనగర్, హైదరాబాద్, ఖమ్మం స్థానాల్లో ఫైనల్ అయ్యే అభ్యర్థులు వాళ్లేనా? చివరి నిమిషంలో మార్పులు చేర్పులతో ఏఐసీసీ షాక్ ఇస్తుందా అన్న ఉత్కంఠ నెలకొంది. మరో రెండు రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తికాబోతున్నా.. పార్టీ అధిష్ఠానం మాత్రం మూడు స్థానాలకు అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ కరీంనగర్‌లో వెలిచాల రాజేందర్‌రావు నిన్న నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఏఐసీసీ నుంచి ఓరల్‌గా గ్రీన్ సిగ్నల్ వచ్చినందునే ఆయన నామినేషన్‌ను వేశారన్న వార్తలు పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.

**కరీంనగర్‌లో..**

కరీంనగర్ స్థానానికి అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు చాలా కాలంగా ఏఐసీసీ, పీసీసీ నేతలు ఓపెన్‌గానే చెబుతూ వచ్చారు. ఫైనల్ చేయడంపై సమావేశాలు సైతం నిర్వహించారు. ఏఐసీసీ లాంఛనంగా ఎలాంటి ప్రకటన చేయకుండానే రాజేందర్‌రావు నామినేషన్ వేయడం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకావడంతో ఏఐసీసీ దాదాపుగా రాజేందర్‌రావు పేరునే ఖరారు చేసే అవకాశం ఉందన్న సంకేతం ఇచ్చినట్లయింది. లాంఛనంగా అభ్యర్థిపై ఏఐసీసీ నిర్ణయం తీసుకున్న తర్వాత బీ-ఫామ్ పంపిణీ కానుంది. రాజేందర్‌రావే కంటిన్యూ అవుతారా? లేక చివరి నిమిషంలో మరో పేరు తెరమీదకు వస్తుందా? అనే అనుమానాలూ వెంటాడుతున్నా

**ఖమ్మం సవాల్..**

ఖమ్మం నియోజకవర్గానికి అభ్యర్థిని ఖరారు చేయడం పీసీసీ, ఏఐసీసీలకు సవాల్‌గా మారింది. ఈ స్థానం నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన సతీమణి నందినికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశాల్లోనూ ఇదే ప్రతిపాదన చేశారు. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు ప్రసాద్‌రెడ్డిని నిలబెట్టాలనుకున్నారు. వీళ్లిద్దరి పేర్లు తెరపైకి వచ్చిన సమయంలోనే మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు పేరు బలంగా వినిపించింది. ఈ క్రమంలోనే టికెట్‌ను ఖరారు చేయడానికి ఆ జిల్లాకు చెందిన భట్టి, పొంగులేటిని ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే బెంగళూరు పిలిపించుకుని చర్చలు జరిపారు. కానీ అధికారికంగా అభ్యర్థిపై ఏఐసీసీ నుంచి ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

భట్టి, పొంగులేటి ప్రతిపాదించిన ఇద్దరికీ టికెట్ లేదని స్పష్టం చేసిన ఖర్గే.. వారిని కన్విన్స్ చేశారా? లేక ఫలానా వ్యక్తినే నిలబెడుతున్నట్లు సంకేతాలు ఇచ్చారా? లేదంటే ఎవరిని నిలబెట్టినా పార్టీ నిర్ణయం మేరకు సహకారం అందించి కలిసి పనిచేయాలని ఆదేశించారా? ఏం జరిగిందో చర్చల వివరాలు బయటకు రాలేదు. ఈ క్రమంలోనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ బంధువు రఘురాం రెడ్డి నామినేషన్ వేశారు.

**హైదరాబాద్ సీటుపై సస్పెన్స్..**

హైదరాబాద్‌లో నిలబెట్టే అభ్యర్థి విషయంలోనూ సస్పెన్స్ నెలకొంది. ముస్లిం ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్నందున ఆ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థిని ఖరారు చేయడమా? లేక నాన్-ముస్లిం క్యాండిడేట్‌ను నిలబెట్టడమా? అనే విషయంపైనా పార్టీలో చర్చలు జరిగాయి. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ సమీర్ ఖాన్, మస్కతి ఐస్ క్రీమ్ అధినేత మస్కతి, మహిళా అభ్యర్థి తబుస్సుమ్‌ల పేర్లు వినిపించాయి. అయితే ఆల్ ఆఫ్ సడెన్‌గా సమీర్ ఉల్లాఖాన్ నామినేషన్ వేసినట్టు తెలుస్తోంది.మరి అధిష్ఠానం అభ్యర్థుల్ని ఎప్పుడు ప్రకటిస్తుంది? వారికే బీఫామ్ ఇస్తుందా? ఇంకేదైనా ట్విస్ట్ ఉంటుందా అన్న చర్చ నడుస్తోంది.

## తీహార్ జైలులో కేజ్రీవాల్‌కు ఇన్సూలిన్ ఇచ్చారు!



**న్యూఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కు తీహార్ జైలులో హఠాత్తుగా షుగర్ లెవల్స్ పెరిగిపోవడంతో 'లో డోస్' ఇన్సూలిన్ ఇచ్చారు. జైలు అధికారులు మంగళవారం ఈ విషయం తెలిపారు. హనుమాన్ జయంతి రోజున తమకు ఆనందకర వార్త లభించిందని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు చెప్పారు. ఢిల్లీ కేబినెట్ మంత్రి ఆతిషి కూడా సోషల్ మీడియా 'ఎక్స్' లో పోస్ట్ పెట్టారు. ఆమె కొలీగ్ సౌరభ్ భరద్వాజ్ ఇదివరలో అధికారులు కావాలనే కేజ్రీవాల్ కు ఇన్సూలిన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

## ఒకసారి మోస పోయాం.. మరోసారి మోసపోదామా.. ఓటర్లను ప్రశ్నించిన కేటీఆర్

- కాంగ్రెస్ సర్కారు అప్పుడు, ఇప్పుడు కూడా మోసమే చేసింది
- అన్నింటిని వాయిదాలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ ఇక మత విద్వేషాలతో బిజెపి రెచ్చగొడుతున్నది
- తెలంగాణకు ఏమీ ఇవ్వని మోదీ మనకవసరమా..
- ఆడపడుచులు విజ్ఞతతో ఆలోచించండి- బిఆర్ఎస్‌కు అండగా నిలబడండి..
- చేవేళ్ల బిఆర్ఎస్ ర్యాలీలో కేటీఆర్



**చేవేళ్ల:** అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అందరినీ మోసం చేసిందంటూ దుయ్యబట్టారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. లోక్‌సభ ఎన్నికలు రాగానే ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. నేడు జరిగిన చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ ర్యాలీలో

మిగతా 2లో

## హైదరాబాద్‌లో వైభవంగా శోభాయాత్ర

- ◆ గౌలిగూడ నుంచి తాడ్ బండ్ వరకు సాగిన యాత్ర భారీగా పాల్గొన్న భక్త జనం.
- ◆ కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల కిటకిట
- ◆ హనుమత్ జయంతి సందర్భంగా దీక్షా విరమణ
- ◆ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు అంజన్న దర్శనానికి నాలుగు గంటలు సమయం
- ◆ హైదరాబాద్‌లో హనుమాన్ శోభయాత్ర



**హైదరాబాద్:** హనుమాన్ జయంతి సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ హనుమాన్ పుణ్యక్షేత్రం కొండగట్టుకు భక్తులు పోటెత్తారు. శ్రీ ఆంజనేయం.. ప్రసన్నాంజనేయం.. శ్రీరామ జయరామ నామ స్మరణతో కొండగట్టు క్షేత్రం మార్మోగింది. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా కొండంతా కిక్కిరిసిపోయింది.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో కాషాయవర్ణ శోభితమైంది. జయంతి సందర్భంగా ఉదయం నుంచే స్వామివారికి అర్చకులు ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీక్షాపరులు స్వామి వారి సన్నిధిలో దీక్షా విరమణ చేస్తున్నారు. అర్ధరాత్రి నుంచి సుమారు 50 వేల మంది దీక్షాపరులు దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు. 22వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు రేపటితో ముగియనున్నాయి. బుధవారం కూడా భారీ స్థాయిలో దీక్షాపరులు వచ్చి అంజన్నను దర్శించుకోనున్నారు.హనుమాన్ జయంతి సందర్భంగా

మిగతా 2లో

## నేటి నుంచి కేసీఆర్ బస్సు యాత్ర..



**.హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్‌రావు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే బస్సు యాత్ర రేపు ప్రారంభం కానున్నది. వరుసగా 17 రోజులు సాగే ఈ యాత్రకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో పార్టీ అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నది. మే నెల 10 వరకు ఈ బస్సుయాత్ర కొనసాగుతుంది. మిర్యాలగూడలో ప్రారంభమై సిద్దిపేటలో జరిగే బహిరంగసభతో ఈ యాత్ర ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్‌షోలు ఉండే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు.యాత్ర పొడవునా భారీ జన సందోహం రానుండటంతో రోడ్ షోల్లో ఎలాంటి తొక్కిసలాట, గందరగోళం ఏర్పడకుండా వలంటీర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీరు ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా స్పందిస్తారు. 100 మందికి పైగా వలంటీర్లు కేసీఆర్ యాత్ర పొడవునా వాహన శ్రేణి వెంట ఉంటారు. తొలిరోజైన బుధవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుగా తెలంగాణ భవన్‌కు చేరుకుంటారు. అక్కడున్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తారు. పార్టీ క్యాడర్, నేతలను కలుస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత తొలి రోడ్‌షోలో పాల్గొనేందుకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు బయలుదేరి వెళ్తారని పార్టీ వర్గాల సమాచారంసీఎం కెసిఆర్ రేపటి నుంచి ఎన్నికల ప్రచార యాత్రకు బయలు దేరనున్నారు.. . సుమారు 17 రోజుల పాటు సాగే ఈ యాత్రకు ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వడంతో

మిగతా 2లో

# హైదరాబాద్‌లో వైభవంగా శోభాయాత్ర






వీర హనుమాన్ శోభాయాత్ర ను నేడు వైభవంగా నిర్వహించారు.. గౌలిగూడలోని రామ మందిరంలో యజ్ఞంతో హనుమాన్ పూజలను ప్రారంభించారు. అనంతరం శోభాయాత్ర రామ మందిరం నుంచి మొదలైంది. గౌలిగూడ రామ మందిరం నుంచి పుత్లీబౌలి చౌరస్తా, కోటి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా, డీఎంహెచ్ఎస్ సుల్తాన్‌బజార్ క్రాస్‌రోడ్స్, రామ్‌కోఠి క్రాస్‌రోడ్, కాచికూడ క్రాస్‌రోడ్, నారాయణగూడ వైఎంసీఏ మీదుగా చిక్కడపల్లి క్రాస్‌రోడ్స్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్ బ్యాక్‌సైడ్ వైస్రాయ్ హెూటల్, కవాడిగూడ, బన్సీలాల్‌పేట, బైబిల్ హౌస్, రామ్‌గోపాల్‌పేట, ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయాయం వరకు 13 కిలోమీటర్ల మేర శోభాయాత్ర సాగింది. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఇక కోఠి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా వద్ద సామూహిక హనుమాన్ చాలీసా పఠనం, ముఖ్య అతిథులతో బహిరంగ సభ నిర్వహించారు. మరోవైపు శోభాయాత్రకు ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీస్‌తో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. శోభాయాత్ర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శోభయాత్ర ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# నేటి నుంచి కేసీఆర్ బస్సు యాత్ర..

పార్టీ అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు టూర్ షెడ్యూల్ ను ఆ పార్టీ నేడు విడుదల చేసింది.

%మిర్యాలగూడలో ప్రారంభమైన యాత్ర సిద్దిపేటలో బహిరంగ సభతో ముగియనుంది. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా కేసీఆర్ బస్సుయాత్ర ప్రారంభించారు. దాదాపు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం, ఒకటి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్ షోలు నిర్వహించే విధంగా బస్సు యాత్రను ప్లాన్ చేశారు. తమ నియోజకవర్గాల్లోనూ కేసీఆర్ బస్సుయాత్ర చేయాలని వివిధ నియోజకవర్గాల నేతల నుంచి డిమాండ్ ఉంది. అయితే సమయాభావం, ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకుని పలు నియోజకవర్గాల్లో మాత్రమే బస్సుయాత్ర చేపట్టాలని నిర్ణయించారు.

ఇక కేసీఆర్ యాత్ర పొడవునా 100 మందికి పైగా వాలంటీర్లు వాహన శ్రేణి ఫాలో కానుంది. ఇప్పటికే ఎంపికైన వారికి తెలంగాణ భవన్‌లో అవగాహన కల్పించారు. కాగా, తొలిరోజైన బుధవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుగా తెలంగాణ భవన్‌కు చేరుకుంటారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. పార్టీ క్యాడర్, నేతలతో భేటీ కానున్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత నల్గొండ జిల్లా మిర్యాలగూడలో తొలిరోడ్డు షోలో పాల్గొనేందుకు బయల్దేరి వెళ్లనున్నారు.. యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, ప్రజలు ఉత్సాహంగా, స్వచ్ఛందంగా పాల్గొనేందుకు ముందుకు వస్తారని పార్టీ నేతలు ధీమాతో ఉన్నారు . దీంతో ప్రజలు పెద్దఎత్తున నిలబడి ప్రసంగాన్ని దూరం నుంచి వినేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కెసిఆర్ టూర్ షెడ్యూల్

1వ రోజు 24-04-2024
మిర్యాల గూడ రోడ్ షో - సాయంత్రం 05.30
సూర్యాపేట రోడ్ షో %- 07.00
%సూర్యాపేటలో (రాత్రి బస)

2వ రోజు 25-04-2024
భువనగిరి రోడ్ షో - సాయంత్రం 06.00
(రాత్రి బస) ఎర్రవల్లిలో

3వ రోజు 26 -04-2024
మహబూబ్ నగర్ లో రోడ్ షో - సాయంత్రం 06.00
మహబూబ్ నగర్ (రాత్రి బస)

4వ రోజు 27-04-2024
నాగర్ కర్నూల్ రోడ్ షో - సాయంత్రం 06.00

5వ రోజు 28-04-2024
వరంగల్ రోడ్ షో - సాయంత్రం 06.00
వరంగల్ (రాత్రి బస)

6వ రోజు 29-04-2024
ఖమ్మం రోడ్ షో -సాయంత్రం 06.00
ఖమ్మంలో (రాత్రి బస)

7వ రోజు 30-04-2024
తల్లాడ లో రోడ్ షో - సాయంత్రం 05.30
కొత్తగూడెం లో రోడ్ షో -సాయంత్రం 06.30
కొత్తగూడెంలో (రాత్రిబస)

8వ రోజు 01-05-2024
మహబూబాబాద్ రోడ్ షో -సాయంత్రం 06.00
వరంగల్ లో (రాత్రి బస)

9వ రోజు 02-05-2024
జమ్మికుంట రోడ్ షో - సాయంత్రం 06.00
వీణవంకలో (రాత్రి బస)

10వ రోజు 03-05-2024
రామగుండం రోడ్ షో - సాయంత్రం 06.00
రామగుండంలో రాత్రిబస

11వ రోజు 04-05-2024
మంచిర్యాల రోడ్ షో -సాయంత్రం 06.00
కరీంనగర్ లో (రాత్రి బస)

12వ రోజు 05-05-2024
జగిత్యాల రోడ్ షో -సాయంత్రం 06.00
జగిత్యాలలో (రాత్రి బస)

13వ రోజు 06-05-2024
నిజామాబాద్ రోడ్ షో - సాయంత్రం 06.00
నిజామాబాద్ లో (రాత్రి బస)

14వ రోజు 07-05-2024
కామారెడ్డి రోడ్ షో -సాయంత్రం 05.30
మెదక్ రోడ్ షో - రాత్రి 7.00
మెదక్ లో (రాత్రి బస)

15వ రోజు 08-05-2024
నర్సాపూర్ రోడ్ షో - సాయంత్రం 05.30
పటాన్ చెరువు రోడ్ షో - రాత్రి 07.00
ఎర్రవెల్లి లో (రాత్రి బస)

16వ రోజు 09-05-2024
కరీంనగర్ రోడ్ షో - సాయంత్రం 06.00
కరీంనగర్ లో (రాత్రి బస)

17వ రోజు 10-05-2024
సిరిసిల్ల రోడ్ షో - సాయంత్రం 05.00
సిద్దిపేట బహిరంగ సభ -సాయంత్రం 06.30

# ఒకసారి మోస పోయాం.. మరోసారి మోసపోదామా.. ఓటర్లను ప్రశ్నించిన కేటీఆర్

పాల్గొన్నారు.. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ప్రజలు ఒకసారి మోసపోతే అది నాయకుల తప్పు అవుతుందని, .. రెండోసారి కూడా మోసపోతే అది వందకు వందశాతం ప్రజలదే తప్పు అవుతుందన్నారు. అందుకే రెండోసారి మోసపోదామా అని ఈ సందర్భంగా ఆయన ప్రజలను ప్రశ్నించారు.మతం పేరుతో విద్వేషాలు నింపి ఎంపీ సీట్లు గెలవాలని భావిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు కేటీఆర్. ఆడబిడ్డలు ఆలోచించాలి మోడీ సిలిండర్ ధరను ఎంత పెంచిండో గుర్తు చేసుకోవాలన్నారు. క్రూడ్ ఆయిల్ ధర తగ్గినప్పటికీ పెట్రోల్, డిజీల్ ధరలు పెంచారు మోదీ అంటూ వివరించారు. 70 రూపాయల పెట్రోల్ ను 110 చేసినందుకా ? డీజీల్ రేట్లు పెంచినందుకా ? సిలిండర్ రేట్లు పెంచినందుకా ? పప్పు, ఉప్పులు ఫిరం చేసినందుకా ? ధరలు పెంచినందుకా ఎందుకు బీజేపీకి ఓటు వేయాలి ? అంటూ ఓటర్లను ప్రశ్నించారు. ఇక బీజేపీ ఎంపి బండి సంజయ్ మాత్రం మోదీ దేవుడు అని అంటారని, ఆయన దేనికి దేవుడో చెప్పుమంటే చెప్పడన్నారు.మత రాజకీయాలు చేస్తున్న కాషాయం పార్టీకి ప్రజలు ఈ ఎన్నికలలో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు. పదేళ్లుగా రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో చెప్పకుండా కేవలం జైశ్రీరామ్ అంటోందని ఎద్దేవా చేశారు. శ్రీరాముడు బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదన్నారు. రాముడు అందరివాడు అని పేర్కొన్నారు.మోడీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200 ల సీట్లు కూడా వచ్చేలా లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు కేటీఆర్. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్ కు మంచి సీట్లు రావాలని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ కు 8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటుందన్నారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాల్సిన రోజు వచ్చిందని చెప్పారు..111 జీఓ గురించి అన్ని పార్టీలు మాట్లాడాయని, కానీ దాన్ని ఎత్తివేసిన ఘనత మాత్రం కేసీఆర్‌దేనని గుర్తు చేశారు. కాసాని బలహీన వర్గాల బాహుబలి అని, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు ఏకమై ఆయనను గెలిపించాలని కోరారు. అలాగే ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వ 100 రోజుల అబద్ధం ఉంటే, మరోవైపు బీఆర్ఎస్ పదేళ్ల పాలన ఫలాలు మీ ముందు ఉన్నాయన్నారు.

# యాడ్‌ల సైజులోనే మీ క్షమాపణ ఉందా?: సుప్రీంకోర్టు

**- పతంజలి ఆయుర్వేద కేసులో బాబా రాందేవ్, అనుచరుడు బాలకృష్ణపై ప్రశ్నల వర్షం**

**- రూ. 10 లక్షలు ఖర్చుపెట్టి 67 పత్రికల్లో క్షమాపణ ప్రకటనలు ఇచ్చామన్న వారి తరపు లాయర్**

**- అదంతా తమకు అనవసరమన్న కోర్టు.. ఈసారి పెద్ద సైజులో క్షమాపణ ప్రకటనలిస్తామని పిటిషనర్**

**- కేసు తదుపరి విచారణ వారంపాటు వాయిదా**

**ఢిల్లీ:** పతంజలి ఆయుర్వేద సంస్థ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇచ్చిందంటూ దాఖలైన కేసులో సుప్రీంకోర్టు మంగళవారం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో పతంజలి ఉత్పత్తులపై పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు ఇచ్చిన సైజ్ లోనే క్షమాపణ ప్రకటన కూడా ఉందా? అని పతంజలి వ్యవస్థాపకులు బాబా రాందేవ్, బాలకృష్ణను ప్రశ్నించింది. వారి తరఫున విచారణకు హాజరైన సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహత్గీ తాజాగా కోర్టుకు మరోసారి క్షమాపణ అఫిడవిట్లను సమర్పించారు.
దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. గతంలో క్షమాపణ చెప్పకుండా ఇప్పుడు ఎందుకు ఆ అఫిడవిట్లను దాఖలు చేశారని అడిగింది. దీనికి ముకుల్ రోహత్గీ బదులిస్తూ "రూ. 10 లక్షలు ఖర్చుపెట్టి 67 వార్తాపత్రికల్లో క్షమాపణ ప్రకటనలు ఇచ్చాం" అని చెప్పారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ ఘాటుగా స్పందించారు. "మీ క్షమాపణను ప్రముఖంగా ప్రచురించారా? గతంలో మీరిచ్చిన ప్రకటనల తరహాలోనే అంతే పెద్ద అక్షరాలు, పెద్ద సైజులో క్షమాపణ ఉందా?" అని నిలదీశారు. అయితే క్షమాపణ చెప్పేందుకు కంపెనీ రూ. లక్షల్లో ఖర్చుపెట్టిందని ముకుల్ రోహత్గీ గుర్తుచేయగా ఆ విషయం తమకు అవసరంలేదని కోర్టు వ్యాఖ్యానించింది.అదే సమయంలో పతంజలి సంస్థపై కోర్టుకెక్కిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు రూ. వెయ్యి కోట్ల జరిమానా విధించాలంటూ పిటిషన్ దాఖలు కావడంపై కోర్టు అనుమానం వ్యక్తం చేసింది. "ఇది మీకు బదులుగా వేయించిన పిటిషనా? మా అనుమానం అదే" అని వ్యాఖ్యానించింది. అయితే ఈ పిటిషన్ తో తమ క్లయింట్లకు ఎలాంటి సంబంధం లేదని ముకుల్ రోహత్గీ వివరణ ఇచ్చారు. వార్తాపత్రికల్లో మరింత పెద్ద సైజులో క్షమాపణ ప్రచురిస్తామని చెప్పారు. దీంతో ఈ కేసు తదుపరి విచారణను సుప్రీంకోర్టు వారంపాటు వాయిదా వేసింది. ఈ కేసు విచారణకు రానున్న నేపథ్యంలో అన్ని జాతీయ వార్తాపత్రికల్లో మంగళవారం పతంజలి ఆయుర్వేద సంస్థ క్షమాపణ ప్రకటన ఇచ్చింది. సుప్రీంకోర్టు అంటే తమకు అపార గౌరవం ఉందని.. ఇకపై తాము పొరపాట్లు చేయబోమని ఆ ప్రకటనలో పేర్కొంది. షుగర్, బీపీ లాంటి వ్యాధులను తమ ఉత్పత్తులు నయం చేస్తాయంటూ పతంజలి ఆయుర్వేద సంస్థ ప్రకటనలు ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు గతంలో తప్పుబట్టింది. అలాగే ఈ విషయంపై ముందుగా మీడియాకు క్షమాపణ అఫిడవిట్లు విడుదల చేసి ఆ తర్వాత వాటిని కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం వారి క్షమాపణలను తిరస్కరించింది.

## ఎవరెస్ట్‌కు మరో షాక్! మొన్న సింగపూర్, నేడు హాంకాంగ్‌లో బ్యాన్.. రంగంలోకి దిగిన కేంద్రం



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రముఖ మసాలా ఉత్పత్తుల కంపెనీ 'ఎవరెస్ట్'కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇటీవల ఈ కంపెనీ ఉత్పత్తులను సింగపూర్ బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కంపెనీపై హాంకాంగ్ కూడా బ్యాన్ విధించింది. ఎవరెస్ట్‌తో పాటు భారత్‌కు చెందిన మరో కంపెనీ ఎండీహెచ్ మసాలా ఉత్పత్తులపై కూడా నిషేధం విధిస్తున్నట్లు హాంకాంగ్ ఆహార భద్రత నియంత్రణ సంస్థ (సీఎఫ్ఎస్) వెల్లడించింది. తమ దేశ పౌరులెవ్వరూ ఈ ఉత్పత్తులను కొనుగోలు చేయరాదంటూ నిషేదాజ్ఞలు జారీ చేసింది. ఈ రెండు కంపెనీల మసాలాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ అనే పురుగు మందు మోతాదుకు మించి ఉన్నట్టు పేర్కొంది. ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిని కలిగించే ఈ రసాయనం ఉన్నందున హాంకాంగ్, సింగపూర్ దేశాలు ఎవరెస్ట్, ఎండీహెచ్ కంపెనీల మసాలా ఉత్పత్తులను విక్రయించడాన్ని నిషేధించాయి.ఏప్రిల్ 19న ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలాలో ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు సింగపూర్ గుర్తించి, నిషేధించింది. ఇందులో వినియోగించిన ఇథిలీన్ ఆక్సైడ్ అనే రసాయనం మండే స్వభావం కలిగినది. దీనిని ఆహార ఉత్పత్తుల్లో వినియోగించకూడదు. దీనిని ప్రధానంగా వ్యవసాయ, ధూమపానం, క్రిమిసంహారకం వంటి ఉత్పత్తుల్లో మత్రమే వినియోగిస్తారు. ఆహారాన్ని బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవుల నుంచి రక్షించడానికి పరిమితమోతాదులో దీనిని వినియోగిస్తారు. ఒకవేళ మోతాదుకు మించితే రొమ్ము క్యాన్సర్‌తో పాటు నాడీమండల వ్యవస్థ, మెదడు, డీఎన్ఏపై తీవ్ర దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఇది జరగడానికి ముందు ఏప్రిల్ 5 భారత్‌కు చెందిన ఎమ్‌డీహెచ్ మసాలాలో ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు హాంగ్‌కాంగ్ గుర్తించింది. ఎమ్‌హెచ్‌ఆర్డీకి చెందిన మద్రాస్ కర్రీ పౌడర్, మిక్స్‌డ్ మసాలా పౌడర్, సాంభార్ మసాలాలు, ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలాలో ఈ రసాయనం ఉన్నట్లు పేర్కొంది.విదేశాల్లో నిషేధానికి గురైన ఎవరెస్ట్, ఎండీహెచ్ మసాలాలపై భారత్‌లో కూడా విక్రయిస్తుండటంతో ఫుడ్ సేఫ్టీ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) అప్రమత్తమైంది. దేశంలోని పలు ప్రాంతాల నుంచి ఈ కంపెనీలకు చెందిన నాలుగు మసాలా ఉత్పత్తులకు సంబంధించిన శాంపిల్స్ (నమూనాలు) సేకరించి పరీక్షిస్తున్నట్టు ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. 2023లో ఎవరెస్ట్ సాంబార్ మసాలా, గరం మసాలా ఉత్పత్తులను తమ దేశం నుంచి ఉపసంహరించుకోవాలని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్స్ అథారిటీ ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై స్పందించిన ఎవరెస్ట్ తమ ఉత్పత్తుల్లో క్యాన్సర్ కారకాల గురించి పెదవి విప్పలేదు. ఈ కంపెనీకి చెందిన మొత్తం 60 రకాల ఉత్పత్తుల్లో ఒక ఫిష్ కర్రీ మసాలాను మాత్రమే పక్కన పెడుతున్నట్లు పేర్కొంది

## కేజ్రీవాల్‌కు నిరాశ.. కస్టడీ పొడిగింపు

**- మరో 14 రోజుల పాటు కేజ్రీవాల్ కస్టడీని పొడిగించిన కోర్టు**

**- మే 7న కేజ్రీని మళ్లీ కోర్టులో ప్రవేశపెట్టనున్న ఈడీ**

**- కవితకు కూడా రిమాండ్ పొడిగించిన కోర్టు**

**ఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో నిరాశ ఎదురయింది. ఆయన జ్యుడీషియల్ కస్టడీని కోర్టు మరో 14 రోజులు పొడిగించింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ మరో 14 రోజులు తీహార్ జైల్లో గడపనున్నారు. మే 7న కేజ్రీవాల్ ను మళ్లీ కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రిమాండ్ ను కూడా కోర్టు 14 రోజుల పాటు పొడిగించింది. ఈ క్రమంలో కేజ్రీవాల్, కవిత ఇద్దరూ కూడా మే 7 వరకు జైల్లో ఉండనున్నారు. మరో వైపు మనీ లాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్ ను ఈడీ అరెస్ట్ చేసింది. తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై ఈ నెల 15న విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం... అరెస్ట్ అంశంపై ఈడీ వివరణ కోరింది. ఈడీ వివరణ ఇంకా పెండింగ్ లో ఉంది.

## ఇండియాలో మరో పుతిన్ తయారవుతుండటం ఆందోళన కలిగిస్తోంది: శరద్ పవార్

**- దేశంలో నిరంకుశత్వం రాకుండా ప్రజలు అడ్డుకోవాలని పవార్ పిలుపు**

**- ఎదుటి వారిని విమర్శించడాన్నే మోదీ పనిగా పెట్టుకున్నారని మండిపాటు**

**- గత ఎన్నికల్లో నవనీత్ కౌర్ కు మద్దతు పలికినందుకు క్షమాపణ చెపుతున్నానన్న పవార్**

**ఢిల్లీ:** ఇండియాలో మరో పుతిన్ తయారవుతున్నాడని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే పుతిన్ ను మోదీ అనుకరిస్తున్నారని అన్నారు. గత ప్రధానులు నవ భారత్ ను తయారు చేయాడానికి కృషి చేశారని... మోదీ మాత్రం గత పదేళ్లలో ఆయన ప్రభుత్వం దేశానికి ఏం చేసిందో చెప్పకుండా, విపక్ష నేతలపై నిందలు వేయడం, విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని అమరావతి నుంచి పోటీ చేస్తున్న మహా కూటమి నేత వికాస్ (కాంగ్రెస్) తరపున నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని మారుస్తామని కొందరు బీజేపీ నేతలు బహిరంగంగానే చెపుతున్నారని శరద్ పవార్ మండిపడ్డారు. దేశంలో నిరంకుశత్వం రాకుండా ప్రజలు అడ్డుకోవాలని, ఓటు ద్వారా వారికి గుణపాఠం చెప్పాలని అన్నారు. పుతిన్ ను అనుకరిస్తూ అందరిలో భయాందోళనలను సృష్టించేందుకు మోదీ యత్నిస్తున్నారని చెప్పారు. మన దేశంలో తయారవుతున్న పుతిన్ (మోదీ)ని చూసి ఆందోళనకు గురవుతున్నానని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయేను ఓడించాలని పిలుపునిచ్చారు.అమరావతి ప్రజలకు క్షమాపణ చెప్పేందుకే తాను ఇక్కడకు వచ్చానని పవార్ తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి, గెలుపొందిన నవనీత్ కౌర్ (సినీ నటి)కు తాను మద్దతుగా నిలిచానని... ఆ తప్పును సరిదిద్దుకోవడానికి ఇప్పుడు ఇక్కడకు వచ్చానని చెప్పారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్టస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## దేవులపల్లి రమేశ్ కు సాహిత్య పురస్కారం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్23:** తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కవుల సంఘం కళా సూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి హైదరాబాదులో డా.జనువాడ రామస్వామి రచించిన విజయలక్ష్మి వెంకటేశ శతకం,పద్య పుస్తక ఆవిష్కరణ లో రాష్ట్రస్థాయి కవి సమ్మేళనంలో సాహిత్య రంగంలో సేవలు అందించినందుకు గాను నంగునూరు కి చెందిన ఎంజేపీ,తెలుగు అతిథి ఉపాధ్యాయుడు దేవులపల్లి రమేశ్ కు సాహిత్య పురస్కారం వరించింది.ఈ మేరకు ముఖ్య అతిథి డాక్టర్ మామిడి హరికృష్ణ,తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు,పద్మ శ్రీ కొలకలూరి ఇనాక్,అనుముల ప్రభాకరా చారి,వెంకట నారాయణ ల చేతుల మీదుగా సాహిత్య పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యం చరిత్ర,తెలుగు భాష గొప్పతనం,మన తెలుగు బాషాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం




**తొలి అక్షరం/దంతాలపల్లి,ఏప్రిల్23:** దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అక్కడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..విద్యార్థులకు ప్రగతి నివేదికలను ఇచ్చి చదువుతోపాటు క్రమశిక్షణతో ఉండాలన్నారు.వేసవి సెలవులో సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని సూచించారు.అలాగే తల్లిదండ్రులు విద్యార్థుల చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్,విజయ్ కుమార్, స్వప్న,రమేష్,మంజూశ్రీ,ప్రభాకర్,మాదవి,రిషిత, జహీర్,రవీందర్ తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో తల్లిదండ్రుల సమావేశం

### -పాఠశాల చివరి రోజున ఉపాధ్యాయులు అందరూ హాజరు











**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్23:** కురవి మండలం మోదుగుల గూడెం జడ్పిహెచ్ఎస్ 10వ తరగతి గదిలో పాఠశాల చివరి రోజైన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు అందరూ కలిసి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ....ప్రతి విద్యార్థి సెలవుల్లో కాసేపు ప్రతి ఉదయం 5 నుంచి 7గంటల సేపు చదువుకోవాలని వారు అన్నారు.అంతేకాక ప్రతి విద్యార్థికి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోగ్రెస్సింగ్ కార్డులు అందజేయడం జరిగింది.ఇంకా ఇంగ్లీష్ మాధ్యమ ఉపాధ్యాయునీరాలు లత విద్యార్థులకు చక్కని సూక్తులు వేసవికాలంలో ఎలా ఉండాలో వివరంగా విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు సంబోధించారు.అంతేకాకుండా విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున కొత్త పుష్ప మాట్లాడుతూ...తమ పిల్లలను యధేచ్ఛగా వేసవికాలంలో తిరగనివ్వకుండా ప్రతి విద్యార్థిని,విద్యార్థులు ఉదయం 5 గంటల నుంచి ఏడు గంటల వరకు విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఆమె మంచి సూక్తులు నేర్పారు.ఆ తదుపరి ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెసివ్ కార్డులు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి,ఫిజిక్స్ ఉపాధ్యాయులు దీపిక, వీరన్న, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీరాములు,లత మ్యాథ్స్ టీచర్ ఇందిరా,బయాలజీ టీచర్ సునీత, సోషల్ టీచర్ కిషన్,తెలుగు టీచర్ రజీత,పిఇటి కాశీనాథ్,అమ్మ పార్టీ కమిటీ అధ్యక్షురాలు కొత్త శారద, విద్యార్థుల తల్లిదండ్రులు కొత్త పుష్ప,సిహెచ్ రేణుక, కమటం చిన్నారి,అనురాధ,రాసాల రమేష్, సోమబ్రహ్మ చారి,అనబత్తుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీ చేస్తున్న ఎలక్షన్ అధికారులు



**తొలి అక్షరం/కురవి,ఏప్రిల్23:** కురవి మండల కేంద్రంలో వీరభద్ర స్వామి ఆలయం నుంచి ఖమ్మం ప్రధాన రహదారిలో కెనాల్ దగ్గర పార్లమెంట్ ఎలక్షన్ అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి మద్యం గాని డబ్బులు గాని దొరకలేదు.ఈ తనిఖీలో పార్లమెంట్ ఎలక్షన్ అధికారి పూర్ణ చందర్రావు,పోలీస్ సిబ్బంది బి.వీరన్న ఉన్నారు.

## మండే ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలి

### -ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్23:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.300 రూపాయలు ఇస్తున్నాం అని ప్రకటించినట్లు ప్రకటించి వారికి ప్రభుత్వం ప్రకటించిన కూలి ఎండమావి గానే మిగిలిందని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపికేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు.మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉపాధి కూలీ సమస్యలు పరిష్కరించాలని తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ మహమ్మద్ నాసర్ అహ్మద్ కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది.మండే ఎండల్లో పనిచేసే ఉపాధి కూలీలకు గతంలో వేసవి భత్యం ఇచ్చేవారు. ఈ సంవత్సరం అది ప్రకటించలేదు రోజుకు ఎంత కూలి వస్తుందో అనేది కూడా తెలియని పరిస్థితి ఉన్నది. వారం వారం ప్లే స్లిప్పులు ఇవ్వాలని కూలీలకు వేతనాలు ఇవ్వాలని కోరారు.గడ్డపార,బొచ్చులు,పారలు ప్రభుత్వం సమకూర్చాలని పని ప్రదేశంలో టెంట్లు వేయాలని అన్నారు.అధిక ఉష్ణోగ్రతల వలన ఓఆర్ ఎస్,మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.మెట్ల ద్వారా మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు వాహనాలు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు చేయాలని చట్ట ప్రకారం దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో పని కల్పించాలని లేనట్లయితే వారికి నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే 20లక్షల ఎక్స్గ్రేసారు కుటుంబానికి ఇవ్వాలని కోరారు.నిత్యం పెరిగే ధరలకు అనుగుణంగా రోజు కూలీ 600 ఇవ్వాలని 200 రోజులు పని కల్పించాలని తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వటం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య,పాలేరు డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు,బానోతు శంకర్,మండల కార్యదర్శి రాయిండ్ల చిరంజీవి, వీరదాసు వెంకన్న,దొడ్డ వెంకన్న,తోకల సీతారాములు, సోమనబోయిన మల్సూరు,లక్ష్మయ్య,బి.ఉపేందర్, దుబ్బాకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎవరో

**-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో గందరగోళం**

**-ఎంపీ టికెట్ కోసం ఇద్దరు ఆశావహుల పోటాపోటీ**

**-ఇప్పటికే రామసహాయం రఘు రామిరెడ్డి తరుపున నామినేషన్ దాఖలు**

**-రేపు నామినేషన్ దాఖలు చేసేందుకు రాయల ఏర్పాట్లు**

**-అయోమయంలో హస్తం శ్రేణులు**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఏప్రిల్23:** కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో గందరగోళం తయారైంది.ఇప్పటి వరకు పార్టీ అధిష్టానం ఏ అభ్యర్థిని అధికారికంగా ప్రకటించకున్నా. ఎవరికి వారే తమకు టికెట్ వచ్చినట్లుగా చెప్పుకోవడం.పత్రికా ప్రకటనలు బయటకు రావడం చర్చనీయాంశమవుతున్నది.మరో విచిత్రం ఏమిటంటే నేడు రామసహాయం రఘు రామి రెడ్డి తరుపున ఆ పార్టీ నాయకులు నామినేషన్ దాఖలు చేసిన కొద్ది గంటల్లోనే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు 24వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారనే వార్తలు సోషల్ మీడియా లో చెక్కర్లు కొడుతుండంతో పార్టీ శ్రేణులను అయోమయానికి గురి చేస్తున్నది.ఇప్పటి వరకు స్పష్టత లేకపోవడంతో ఇంతకీ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే ప్రశ్న తెరపైకి వస్తున్నది.ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ పార్టీ నుంచి ఇద్దరు నాయకులు పోటీ పడుతున్నారు.అందులో ఒకరు ప్రముఖ పారిశ్రామికవేత్త రామసహాయం రఘు రామి రెడ్డి కాగా,మరొకరు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్,పార్టీ రాష్ట్ర నాయకులు,భట్టి ప్రదాన అనుచరుడు రాయల నాగేశ్వరరావు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాయల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించారు.ఎలాగూ టికెట్ తనకే వస్తుందన్న నమ్మకంతో నియోజకవర్గంలో తన సొంత డబ్బులు వెచ్చించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు.అలాగే పార్టీ ని కాపాడుకుంటూ క్యాడర్ అందుబాటులో ఉన్నాడు. అయితే అప్పుడు ఆ టికెట్‌ను బిఆర్ఎస్ నుంచి వచ్చిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కేటాయించారు.ఆ సమయంలో భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని పార్టీ అధిష్టానం చెప్పడంతో రాయల నాగేశ్వరరావు పోటీ నుంచి తప్పుకొని పొంగులేటి గెలుపుకు కృషి చేశారు.అందులో భాగంగానే రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు.మొదట ఖమ్మం పార్లమెంట్ సీటు కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి,తుమ్మల తనయుడు యుగుందర్ పోటీ పడ్డప్పటికీ పార్టీ అధిష్టానం రాయల నాగేశ్వరరావు,రామసహాయం రఘు రామి రెడ్డి పేర్లను ఫైనల్ చేసి తుది నిర్ణయం కోసం రాహుల్ గాంధీ వద్దకు పంపించారు.రాయల నాగేశ్వరరావు పేరును భట్టి విక్రమార్క బలంగా ప్రతిపాదించినట్లుగా తెలిసింది. నామినేషన్లు దాఖలు చేయడానికి మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో రామసహాయం రఘురామారెడ్డి తరుపున కాంగ్రెస్ నాయకులు నామినేషన్ దాఖలు చేశారు.రఘు రామి రెడ్డి తరుపున నామినేషన్ దాఖలు చేశారు.ఈ నెల 24 న రాయల నాగేశ్వరరావు నామినేషన్ వేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం.అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా మోసం చేస్తే ఊరుకునేది లేదన్న సంకేతాన్ని రాయల నాగేశ్వరరావు, ఆయన వర్గీయులు ఇచ్చినట్లుగా తెలుస్తున్నది. రాయల నాగేశ్వరరావు కమ్మ సామాజిక వర్గానికి చెంది ఉండడంతో పాటు కష్ట కాలంలో పార్టీని కాపాడిండనే పేరు అధిష్టానం దృష్టిలో ఉండడం వీటికి తోడు భట్టి ఆశిస్సులు మెండుగా ఉడటం వలన ఖమ్మం పార్లమెంట్ సీటు రాయల నాగేశ్వరరావు కే వస్తుందని పలువురు భావిస్తున్నారు.ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి ఎవరో తెలియాలంటే మరో కొంత సమయం వేసి చూడాల్సిందే.

## అవినీతి రహిత పాలన కోసం బీజేపీ పార్టీనీ గెలిపించుకుందం

### -బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్రావు



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,ఏప్రిల్23:** చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ కాలనీ,డివిజన్ ఎన్టీఆర్ నగర్,మొగులమ్మ బస్తి,పీజేఆర్ నగర్,గణేష్ నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్,సిక్కుల బస్తి,అంబేద్కర్ నగర్,జన్మభూమి కాలనీ,మహాత్మా గాంధీ నగర్, కాలనీలలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవీందర్రావు,మణి భూషణ్,నరేందర్ రెడ్డి,రామరాజు,కమలాకర్ రెడ్డి నర్సింగ్ యాదవ్,నరసింహ చారి,కుమార్ యాదవ్, కేశవ్,స్రవంతి లతో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంటులో భారతీయ జనతా పార్టీకి అత్యధిక మెజార్టీ ఓట్లు రావడం తథ్యం అని అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కూడా అత్యధికంగా భారతీయ జనతా పార్టీకి ఓట్లు వస్తాయని సర్వేల ఆధారంగా తెలుస్తుందన్నారు.ఇప్పుడు ఉన్నటువంటి పార్లమెంటు సభ్యుడు రంజిత్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఒరగబెట్టింది ఏమీ లేదని ఇప్పుడు కొత్తగా గెలిపిస్తే ఏం చేస్తాడో చెప్పాలని డిమాండ్ చేశారు.ఆయనకు స్కాములు స్కీములు తప్ప ప్రజలన్నా అభివృద్ధి అన్న పట్టదు అని అన్నారు.

తప్పకుండా భారతీయ జనతా పార్టీ గెలవగానే శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎంపీ కోటలో పెద్ద ఎత్తున నిధులు రాబట్టుకొని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి చేపడతామని తెలిపారు.తప్పకుండా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి మన సమస్యలను దశలవారీగా పరిష్కరించుకుందామని కోరుతూ గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం మోడీ రావాలనే నినాదంతో అందరూ ముక్తకంఠంతో ముందుకెళ్లాలని కోరారు. బిజెపి పార్టీకి ఓటు వేసి మోడీ ప్రభుత్వాన్ని మళ్ళీ తీసుకొచ్చి అవినీతి రహిత పాలన అందించి అభివృద్ధి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ రావు,రామ్ రెడ్డి, సీతారామరాజు,శ్రీనివాస్,మోహన్ రెడ్డి,రఘు, రమేష్,సురేష్ చాంద్,రాయల్,కృష్ణంరాజు,విష్ణువర్ధన్ రెడ్డి,సందీప్ గౌడ్,రాజు,అమరేందర్ అనూష, సైదమ్మ,అనిత తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

**-ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**-డ్రైనేజీ కొలతలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించండి**

**-జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా**



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్23:** వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. మంగళవారం పినపాక మండలంలో ఆమె పర్యటించారు.పాండురంగాపురం, జానంపేట పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరైన పనులను మే నెల ఆఖరుకల్లా పూర్తి చేయాలని సూచించారు.అనంతరం జానంపేట గ్రామపంచాయతీ సాయి నగర్,సుందరయ్య నగర్ గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.23 గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.అనంతరం బయ్యారం క్రాస్ రోడ్ లో డ్రైనేజీ కొలతకు మించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులు వస్తున్నాయని డ్రైనేజీ వరకు వెంటనే శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్య నారాయణ, ఎంపీడీవో రామకృష్ణ,ఎంపీఓ వెంకటేశ్వరరావు,పిఆర్ ఏఈ రేనాల్డ్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం




### -మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్23:** నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి,కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్‌ను జిల్లా ఎస్పీ మంగళవారం మహబూబాబాద్ జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్లో అధికారులతో కలిసి అవిష్కరించారు.రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపొందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి,కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపొందించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....గంజాయి మహమ్మారి యువతను పట్టిపీడిస్తోందని అన్నారు. తద్వారా వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని తెలిపారు.గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయన్నారు.అదేవిధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని సూచించారు.గంజాయి రహిత జిల్లా మనందరి లక్ష్యమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు తెలిపారు.
ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,టాస్క్ ఫోర్స్ డిఎస్పీ గండ్రతి మోహన్,సైబర్ క్రైమ్ డిఎస్పీ,డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మరిపెడ సీఐ హాతిరం నాయక్,తొర్రూర్ సీఐ సంజీవ అధికారులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణ పట్టుదల.విద్యార్థులకు పెట్టుబడి

**-విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం**

**-ప్రధానోపాధ్యాయులు కడియం వెంకటయ్య**



**తొలి అక్షరం/నెల్లికుదురు.ఎప్రిల్23:**క్రమ శిక్షణ పట్టుదల కల్గిన విద్యార్థులకు పెట్టుబడి లాగ ఉన్నత చదువులలో రాణించగల్గుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడియం వెంకటయ్య అన్నారు. మంగళ వారం మండలంలోని మునగలవీడు ప్రాథమికోన్నత పాఠశాల5వతరగతి బాల బాలికల కు మంగళవారం వీడ్కోలు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కడియం వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు క్లాస్ లో స్టూడెంట్స్,టీచర్స్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ వచ్చే విద్యసంవత్సరం నుండి ఈ పాఠశాలకు ఇక రారని విద్యార్థులు,ఉపాధ్యాయులు భావోద్వేగానికి గురి కవాడంచాల బాధాకరమని అన్నారు.ఎక్కడ చదినా క్రమశిక్షణతో పట్టుదలతో చదవాలని ఆయన కోరారు.ఉపాధ్యాయుడు పెనుగొండ యాకేందర్ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన బాలల పొదుపు ఖాతాలోని రూ.21 వేలు పంపిణీ చేశారు.ప్రతిభ కనబరచిన బాలబాలికలకు బహుమతులు,మెమెంటోలు టీచర్ యాకేందర్ సొంత ఖర్చులతో సమకూర్చగా వాటిని అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రీరామ్ రమేష్,రహమతున్నిస, వెంకటరమణ,బేతి మధు,యాకేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంతి మాధవరెడ్డి గెలుపు కొరకు తలనీలాలను సమర్పించిన పైండ్ల వెంకన్న





**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఏప్రిల్23:** కార్యకర్త ఏ పార్టీకైనా మూల స్తంభము.ఎంతోమంది నాయకుల విజయాలకు ఒక పునాదిగా నిలబడేది కార్యకర్తలే అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఇది నిజం అని చెప్పడానికి ఒక ఉదాహరణగా లింగగిరి గ్రామానికి చెందిన పైండ్ల వెంకన్న (వృత్తి రీత్యా చికెన్ షాప్ నిర్వాహకుడు)ఇలాంటి కార్యకర్తను చూస్తే అర్థమవుతుంది.పార్టీల పైన నాయకుల పైన ఎంతటి నమ్మకాన్ని భక్తిని కలిగి ఉన్నారని లింగగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలుపు కొరకు తాను తలనీలాలను సమర్పిస్తానని మొక్కుకున్నాడు.అదేవిధంగా దాదాపు ఎన్నికలు జరగడానికి మూడు నెలలు ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సంపేట ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలవాలని గెలిచేటి వరకు తన తలనీలాలను కత్తిరించుకోనని అలాగే తన అభిమాన నాయకుడు నర్సంపేట ఎమ్మెల్యేగా తిరిగి వస్తే తిరుపతి కొండపైకి వచ్చి మొక్కులు సమర్పించుకుంటాన నిర్ణయించుకున్నాడు.తన యొక్క మొక్కు అనుకున్న ప్రకారం నెరవేరినది.కాబట్టి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం తిరుమల తిరుపతి నందు తన యొక్క తల నీరాలను సమర్పించుకొని కుటుంబ సమేతంగా వెళ్లి దర్శించుకోవడంజరిగినది.ఇట్టి తిరుమల తిరుపతి యాత్రకు బయలుదేరడానికి ముందు తన ప్రియతమ నాయకుడు అయినటువంటి దొంతి మాధవరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి ఆ తరువాత తిరుపతికి ప్రయాణం కట్టాడు.

# ఎంపీ అభ్యర్థి కవిత నామినేషన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),ఏప్రిల్23:**మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోతు కవితనామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ..మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ,బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత కారు గుర్తును గెలిపించే లక్ష్యంతోనామినేషన్ కార్యక్రమానికి వచ్చిన నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు.గత ఎన్నికలను సమీక్షించుకొని ఎదురైన సమస్యలను పరిష్కరించుకొని నర్సంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవితకి భారీ మెజారిటీ ఇస్తామని నర్సంపేట నియోజకవర్గం అన్ని మండలాల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తరపున నేను మాట ఇస్తున్నాను అని పేర్కొన్నారు.ఈ ఎన్నిక మాతో పాటు మీ అందరి భవిష్యత్తును నిర్దేశించే ఎన్నిక కాబట్టే మాలోతు కవిత గెలుపు కోసం సమన్వయంతో బాగా కష్టపడదాం అని పిలుపునిచ్చారు.కారు గుర్తుని గెలుపించుకుందాం అని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, పిఎసిఎస్ చైర్మన్లు,క్లస్టర్ బాధ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దొంతిని విమర్శించే స్థాయి పెద్ది కి లేదు

**-అవగాహన లేని మాటలు మాట్లాడితే సహించేది లేదు**

**-కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్**

**-గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్**



**తొలి అక్షరం/చెన్నారవుపేట(నర్సంపేట),ఏప్రిల్23:**చెన్నారావుపేట మండలం నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ని విమర్శించే స్థాయి మాజి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి లేదని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ లు అన్నారు.మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..నిన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడిన అవగహన లేని మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 4నెలలు మాత్రమేనని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళు అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలకి,నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఎం ఒరగపెట్టారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నీళ్లు రావట్లేదని, కరువు వచ్చిందనిఅవివేకంగా మాట్లాడుతున్నారని డిసెంబర్ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వమే కథ అధికారంలో ఉంది.ఆనాడు రైతులకు ఇచ్చింది మీ ప్రభుత్వం ప్రభుత్వ అదికారులే కథా అని ప్రశ్నించారు.నిన్న ఎండిపోయిన పంటను పరిశీలిస్తూ ఎమ్మెల్యే మీద అవాకులు చెవాకులు అవగహన లేని మాటలు మాట్లాడి వెళ్లి పోయారని అన్నారు.డీబీమ్ 40 ద్వారా కోపాకుల చెరువుకు నీరు రావడానికి అవకాశమే లేదని,డిబిఎమ్ కి కోపాకుల చెరువుకు సంబంధం లేదన్నారు.ఎమ్మెల్యే గా ఉండి ఎన్ని సార్లు నీళ్ల ఇచ్చారో చెప్పాలని అన్నారు.ఎమ్మెల్యే మాధవరెడ్డి మండలాల వారిగా సమీక్షలు చేసి ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యే దొంతి ది అని అన్నారు.సీసీ రోడ్లు, బోర్లు, దేవాలయాల ప్రహరీ గోడలు సాంక్షన్ చేసి పూర్తి చేయించిన ఘనత ఎమ్మెల్యే దొంతిది అని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంకా నిద్ర లేవలేదని పార్లమెంట్ ఎన్నికలు వచ్చే సరికి హడావుడిగా నియోజకవర్గం లో పరుగులు పెడుతున్నారని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.10ఏళ్ళుఅధికారంలో ఉండి నియోజకవర్గానికి,మండలానికి ఎన్ని నిధులు తీసుకు వచ్చి అభి వృద్ధి చేసావో చెప్పాలని డిమాండ్ చేసారు.ఎన్నికలు రాగానే నియోజకవర్గ ప్రజలు గుర్తుకు వస్తారని హడావుడి గా ప్రొసీడింగ్ లు లేకుండా పనులు తీసుకొచ్చిన అని పేపర్ ప్రకటనలు ఇచ్చారే తప్పా 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్క అభి వృద్ధి కార్యక్రమం చేసారో చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల కోసమే హడావుడి గా రోడ్ల నిర్మాణము చేపట్టి మధ్యలో వదిలేస్తే ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురి అయ్యారో ప్రజలకు తెలుసని అందుకే నియోజకవర్గ ప్రజలు,మండల ప్రజలు వాత పెట్టారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్త ఎమ్మెల్యే మాధవరెడ్డి వెంట ఉన్నారని అవాక్కులు చేవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ ల్లో 4 గ్యారంటీలు అమలు చేశామని మిగతా గ్యారెంటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కట్టుబడి ఉంటారని అన్నారు.అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో జోరు వీరయ్య,కుండే కుమారస్వామి,తోట రాము,మెంతుల రమేష్,తిరుపతి రెడ్డి,ఎడ్ల మురళి,లక్క రాజు,ఎల్ల గౌడ్,లక్క విజేందర్, గుగులోత్ నాని,కోరే కట్టయ్య,రవి,ఆరె మహేందర్, మసక కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో అన్నదాన కార్యక్రమం





**తోలి అక్షరం/శేరిలింగంపల్లి,ఏప్రిల్23:**శేర్లింగంపల్లి చందానగర్ వేముకుంట శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చందనగర్ డివిజన్ పరిధిలోని వేముకుంటా శ్రీ వేణుగోపాల్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం డివిజన్ యువనాయకులు దొంతి కార్తిక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్.జేరిపేటి జైపాల్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంతి సత్యనారాయణ గౌడ్,హెూప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొండ విజయ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్,స్థానిక నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,అలీ,హరి రాజన్,చందానగర్ డివిజన్ మాజీ యువజన అధ్యక్షుడు శ్రీనివాస్ చారి,నరేందర్, దీపక్,వెంకటేష్,ఉపేందర్,విగ్నేష్,యోజన నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృపాకర్ రాజ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు



**తొలి అక్షరం/పెద్దవంగర,ఏప్రిల్23:**తొర్రూర్ పట్టణములో ఉంటున్న గురుస్వామి కొనుగంటి కృపాకర్ రాజ్ తల్లి సుమన వయస్సు 80 సంవత్సరాలు ఎండ తీవ్రతతో తట్టుకోలేక గత కొంత కాలములో ఆరోగ్యం బాగాలేక ఉన్నటువంటి సుమన మరణించినందున మరణవార్త విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగోమ్ములు ప్రవీణ్ రావు వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి సుమన చిత్ర పటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమన కుటుంబ సభ్యులు కృపాకర్ రాజ్,వారి సోదరులు వడ్డేకొతపెల్లి మాజీ వార్డ్ మెంబర్ చిలసాని మల్లేష్,ఆర్ఎంపి డాక్టర్ గుల్లపెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన మోకాళ్ళ మురళీకృష్ణ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,ఏప్రిల్23:**మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి సిపిఐ,ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తరఫున ఎంపి అభ్యర్థిగా మంగళవారం మోకాళ్ళ మురళీకృష్ణ తండ్రి వీరస్వామి రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు నామినేషన్ దాఖలు చేశారు.

## క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**-పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని**



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్23:**క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలియజేశారు.మంగళవారం పినపాక మండల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పిల్లలకు,తల్లిదండ్రులకు క్షయా వ్యాధిపై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మాట్లాడుతూ..రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం నయం కాకపోయినా,చెమటలు పట్టడం, బరువు పెరగకపోవడం,బరువు తగ్గడం,ఆలసట నీరసం వ్యాధి నిరోధక శక్తీ తక్కువగా ఉండటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంప్రదించి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మొదటిలోనే గుర్తించడం వల్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశావర్కర్లు,అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయం అధ్యక్షనతో కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం



**తొలి అక్షరం/పినపాక,ఏప్రిల్23:**మణుగూరు కిన్నెర కళ్యాణమండపంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త చురుగ్గా పనిచేయాలి. మతం పేరుతో రాజకీయం చేస్తున్న పార్టీని భూస్థాపితం చేయాలి.దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీనే ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,పొదెం వీరయ్య,మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్,ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య,భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, చందా సంతోష్,బట్టా విజయ్ గాంధీ,ముత్తినేని సుజాత,పోలేబోయిన శ్రీవాణి,సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తాం

**-తాహసిల్దార్ నాగరాజు,ఎస్సై సతీష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్23:**ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తాహసిల్దార్ నాగరాజు,ఎస్సై సతీష్ లు అన్నారు.మంగళవారం మండలంలోని కౌసల్య దేవి పెల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 54 ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకొని వేలంపాట నిర్వహించిన మొత్తం రూ.102,50 ఆదాయం రావడం జరిగిందని తాహసిల్దార్ తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు,పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోనే బీసీలకు న్యాయం జరుగుతుంది

**-బీసీ సెల్ మండల అధ్యక్షులు గుండా గాని వెంకన్న గౌడ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఏప్రిల్23:**రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మానుకోట పార్లమెంటు నియోజకవర్గం నుండి నాలుగు లక్షల మెజారిటీతో బలరాం నాయకును గెలిపించి ఢిల్లీకి పంపించాలని బీసీ సెల్ నర్సింహులపేట మండల అధ్యక్షులు గుండ గాని వెంకన్న గౌడ్ కోరారు.మంగళవారం కౌసల్య దేవి పెల్లి శివారు సమావేశం నిర్వహించారు.బీసీ సోదరులందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేయాలని బీసీలకు సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారన్నారు.ఎంతోమంది బీసీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ జన్మనిచ్చిందని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం లక్ష్యంగా బీసీలకు ఒకవైపు ఓటు వేసి చారిత్రాకమైన తీర్పు ఇవ్వాలని వారు కోరారు. రానున్న రోజుల్లో బీసీలకు రిజర్వేషన్ల పరంగా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటు అయిన తర్వాత రాజ్యాధికారమే లక్ష్యంగా మహిళలకు సగం రిజర్వేషన్లు కల్పిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు ఈ సమావేశంలో దోమల యాదగిరి కసా యకన్న సతీష్ వీరన్న వెంకన్న గౌడ్ భిక్షం తదితరుల పాల్గొన్నారు.

## గుడి పండగ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్23:**నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామం రాంపూర్ తండాలో గుడి పండగ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.ఆయన వెంట మండల పార్టీ ప్రెసిడెంట్ అశోక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల ప్రసాద్,కుసుమ చెన్నకేశవులు,మాదటి శ్రీనివాస్,రావుల మైపాల్ రెడ్డి, భక్కి అశోక్,కవిరాజు,కాంగ్రెస్ పార్టీ మండల బాధ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో బారి చేరికలు

### -బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/పర్వతగిరి,ఏప్రిల్23:**పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్,బిజెపి పార్టీల నుంచి సుమారు 50 మందిని కాంగ్రెస్ పార్టీ కండువ కపి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు.పార్టీ లో చేరిన వారు జడ్పీ కో అప్టేటెడ్ మెంబర్ ఎం.డి సర్వర్,పర్వతగిరి మాజీ ఉప సర్పంచ్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు రంగు జనార్దన్,మ్యాంక తండా బిఆర్ఎస్ యూత్ నాయకుడు ధరావత్ రాజేందర్,వార్డ్ మెంబర్లు దరావతు వాసు,వీర్య,సురేష్,వెంకన్న,రాములు, దేవిష,మోత్య తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామవత్ డిపూల నాయక్ లు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు,మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటు,మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జన జాతర సభ జయప్రదం చేయండి

### -మండల్ సోషల్ మీడియా ఇంచార్జీ కట్ట శ్రీనివాస్



**తొలి అక్షరం/పర్వతగిరి,ఏప్రిల్23:**వరంగల్ జన జాతర సభ జయప్రదం చేయాలని మండల్ సోషల్ మీడియా ఇంచార్జీ కట్ట శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల వెలుగు నింపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అనేక సంస్కరణలు బడుగు బలహీన దళిత వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు భూ పంపిణీ దళితులకు అండగా ఉన్న పార్టీ ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో వెలుగు నింపిన ఇందిరాగాంధీ చేసినటువంటి సేవలు మరువలేనివని అన్నారు.దళిత మాదిగ మాల ఉప కులాలు అన్ని కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నాయని అన్నారు.బిజెపి,బిఆర్ఎస్ రెండు పార్టీలకు ఓటమి తప్పదని పేర్కొన్నారు.మతం పిచ్చితో ఒక పార్టీ 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తానని ఇంకొక పార్టీ దళితులను మోసం చేస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తాం దళితులను మోసం చేసే పార్టీ మాటలు నమ్మొద్దు అని తెలిపారు.ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను పర్వతగిరి మండలం నుండి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపిస్తాం అని అన్నారు.

## దుర్గమ్మ పండుగ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**తొలి అక్షరం/పర్వతగిరి,ఏప్రిల్23:**పర్వతగిరి మండల కేంద్రం దేవిలాల్ తండ లో దుర్గమ్మ పండుగ సందర్భంగ మండలాధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,తాండవాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేసిన వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు.
ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పార్లమెంటు ఎన్నికల కోర్డినేటర్ కందూరు వెంకట్ రెడ్డి,అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు,జిల్లా,మండల నాయకులు.

## ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్23:**బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మాలోతు కవిత నామినేషన్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత ని శాలువాత తో సన్మానించి అభినందనలు తెలిపిన నెక్కొండ మండల అధ్యక్షులు సంగని సూరయ్య,ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,మాతంగి రాజు,ఖలీల్ యువ, తదితరులు ఉన్నారు.

## బీజేపీ యువ నాయకుడు గంధం రాజుకి ఘన సన్మానం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్23:** న్యాయవాదిగా పట్టా అందుకొని తొర్రూర్ పట్టణానికి మంగళవారం వచ్చిన బీజేపీ యువ నాయకుడు గంధం రాజు కి బీజేపీ తొర్రూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు పల్లె కుమార్,ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,మంగళ పెల్లి యాకయ్య,ఉపాధ్యక్షులు గట్ల భరత్,రూరల్ ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్,శ్రీనాథ్,రాజ్ కుమార్,సందీప్,సాయి పాల్గొని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

## ఘనంగా పస్తం అంజికి సన్మానం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఏప్రిల్23:**ఆంధ్రప్రదేశ్ బేడ(బుడగ)జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కడప నగరం 48వ డివిజన్ బుడగ జంగం కాలనీ నందు వైఎస్ఆర్సీపీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బేడ(బుడగ) జంగం జిల్లా నాయకులు పస్తం అంజి ని బేడ(బుడగ) జంగం కులసంఘాల నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బేడ(బుడగ)జంగం నాయకులు మాట్లాడుతూ...నిత్యం ప్రజల కొరకు కష్టపడతారని అయన వైసీపీ పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించి వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి,డిప్యూటీ సీఎం ఎస్ బీ.అంజాద్ బాషా, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి,టిటిడి బోర్డు సభ్యులు పస్తం అంజి ని జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి గా నియమిచడం సంతోషంమని అన్నారు. మరిన్నో మంచి ఉన్నత పదవులు పొదలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కారిక్రమములో బేడ(బుడగ)జంగం నాయకులు ఎం జమ్మయ్య,నల్లప్ప డి.రాముడు,సి.పెంటయ్య,పి.శ్రీను, డి.శంకర్,పెద్ద



వెంకటయ్య,వినోద్ కుమార్,డి.రాముడు, డీ.సాలప్ప,రాజశేఖర్,డి.జమ్మయ్య,వెంకటయ్య, సింగోటం ఆంజనేయులు,సి.వెంకటయ్య,చిత్తారి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల భాస్వరంతో ఇజ్రాయెల్ ఎందుకు దాడులు చేస్తోంది?



ఇజ్రాయెల్ గత ఆరు నెలలుగా సరిహద్దుల మీదుగా దక్షిణ లెబనాన్‌లో తెల్ల భాస్వరం దాడులను చేస్తోంది.ఈ విషపూరిత వాయువు కళ్లకు, ఊపిరితిత్తులకు ప్రమాదకరం. దీనివల్ల శరీరంపై కాలిన గాయాలు అవుతాయి.ఈ వాయువు వాడకాన్ని అంతర్జాతీయ చట్టాలు తీవ్రంగా నియంత్రిస్తాయి.ఈ వివాదాస్పద వాయువును ఇటీవల గాజా, లెబనాన్‌లోని సాయుధ మిలిటెంట్లపై ఉపయోగించడం చట్టబద్ధమేనని ఇజ్రాయెల్ మిలిటరీ చెబుతోంది.
కానీ, దీన్ని కచ్చితంగా యుద్ధ నేరంగా చూడాలని మానవ హక్కుల గ్రూపులు డిమాండ్ చేస్తున్నాయి.లెబనాన్, గాజా ప్రాంతాల్లో ఇజ్రాయెల్ తెల్ల భాస్వరం ఆయుధాల వాడకంపై దర్యాప్తు చేస్తామని అమెరికా చెబుతోంది.పౌరులు ఉండే ప్రదేశాలకు దగ్గరగా దీన్ని వాడటం ద్వారా ఇజ్రాయెల్, చట్టాన్ని ఉల్లంఘిస్తోందా? లేదా యుద్ధంలో తమ హక్కులకు లోబడే ఈ చర్యకు పాల్పడుతోందా?
"ఇది ఒక తెల్లటి పొగమంచులా ప్రయాణిస్తుంది. కానీ, నేలను తాకగానే పొడి రూపంలో మారుతుంది" అని దక్షిణ లెబనాన్‌కు చెందిన 48 ఏళ్ల అలీ అహ్మద్ అబు సమ్రా అనే రైతు చెప్పారు.
2023 అక్టోబర్ 19న తెల్లటి పొగతో కూడిన ఒక దట్టమైన మేఘం తనను చుట్టుముట్టిందని ఆయన తెలిపారు.
"దాన్నుంచి వెల్లుల్లి వాసన వస్తుందని అంటారు. కానీ, దాని వాసన చాలా దరిద్రంగా ఉంటుంది. అసలు భరించలేం. మురుగునీటి కంపు కంటే ఘోరంగా ఉంటుంది" అని తెల్ల భాస్వరం దాడి గురించి అలీ వివరించారు.తెల్ల భాస్వరం రసాయన చర్య ద్వారా 815 డిగ్రీ సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతను ఉత్పత్తి చేయగలదు. దీనికి అధిక మండే స్వభావం ఉటుంది. అత్యంత విషపూరితమైనది.
'మా కళ్ల నుంచి నీళ్లు ధారగా రావడం మొదలైంది. తడి గుడ్డతో మా నోరు, ముక్కును మూసుకొని ఉండకపోతే ఈరోజు మేం బతికి ఉండేవాళ్లం కాదు" అని ధైరా గ్రామానికి చెందిన అలీ అహ్మద్ చెప్పారు.గాజాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇజ్రాయెల్-గాజా సరిహద్దుల్లో హింస పెరిగింది. రెండు వైపులా ప్రాణనష్టం జరిగింది. వేలాది మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు.
ఇరాన్‌కు సన్నిహితంగా ఉండే, హమాస్‌కు కూడా మిత్రపక్షమైన హిజ్బొల్లా ప్రపంచంలోని అత్యంత భారీ సాయుధ సైనిక దళాల్లో ఒకటి. ప్రస్తుతం ఇజ్రాయెల్ సైనిక దళాల నుంచి వైమానిక దాడులతోపాటు భూతల దాడులను వారు రోజూ ఎదుర్కొంటున్నారు. వీరిపై తెల్ల భాస్వరంతోనూ దాడులు చేపడుతున్నారు.షెల్ నుంచి విడుదలయ్యే తెల్ల భాస్వరం, గాలిలోని ఆక్సీజన్‌తో చర్య జరిపి దట్టమైన పొగ మేఘాన్ని ఏర్పరుస్తుంది. ఇది శత్రువుల దృష్టిని మరల్చుతుంది. కొన్ని పరిస్థితుల్లో ఇది అత్యంత సమర్థవంతమైన, చట్టపరమైన మిలిటరీ వ్యూహం.అయితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం, సాయుధ ఘర్షణల సమయంలో పౌరులను రక్షించడం అన్ని వర్గాల బాధ్యత.
4న మార్జయోన్‌లో జరిగిన దాడులను బీబీసీ వెరిఫై చేసింది.
గత పదేళ్లలో ప్రపంచంలోని ప్రధాన మిలిటరీలు తెల్ల భాస్వరాన్ని ఉపయోగించాయి. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో సోవియట్ యూనియన్ విస్తృతంగా దీన్ని ఉపయోగించినట్లు సీఐఏ తెలిపింది.
తెల్ల భాస్వరాన్ని 2004లో ఇరాక్‌లో, ఆ తర్వాత సిరియాలో, 2017లో ఐసిస్‌కు వ్యతిరేకంగా మళ్లీ ఇరాక్‌లో వాడినట్లు అమెరికా అంగీకరించింది.గాజాలో 2008-09 దాడి సమయంలోనూ ఈ రసాయనాన్ని వాడినట్లు ఇజ్రాయెల్ పేర్కొంది.అయితే, ఈ రసాయనం వాడకంలో ఇజ్రాయెల్ మిలిటరీ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఐక్యరాజ్యసమితి చెప్పిన తర్వాత, దీని వాడకాన్ని త్వరలోనే మానేస్తామని 2013లో ఐడీఎఫ్ చెప్పింది.హిజ్బొల్లా ఫైటర్లు ఇద్దరు నుంచి నలుగురు వరకు ఉండే చిన్న యూనిట్లుగా మారి పని చేస్తుంటారని వారికి పేరు. అడవిని రక్షణగా వాడుకుంటూ వారు తరచుగా క్షిపణులు, రాకెట్లను సరిహద్దుల మీదుగా ఇజ్రాయెల్ ఆర్మీ స్థావరాలపైకి ప్రయోగిస్తారు. వారిని భాస్వరం పొగలో కూరుకుపోయేలా చేయడం ద్వారా వారి దాడులను తిప్పికొట్టేందుకు ఇజ్రాయెల్ ఆర్మీకి ఒక అవకాశం లభిస్తుంటుంది.అదే సమయంలో హిజ్బొల్లా ఫైటర్లతో ఉంటే, తమపైనా భాస్వరం దాడులు జరుగుతాయని స్థానిక ప్రజలు కూడా భయపడుతుంటారు."హిజ్బొల్లా ఫైటర్లు ఉంటే, అక్కడి నుంచి వెంటనే వెళ్లిపోవాలని ప్రజలు చెబుతుంటారు. ఎందుకంటే చనిపోవాలని ఎవరూ కోరుకోరు" అని అలీ చెప్పారు.ఇజ్రాయెల్: ఐరన్ డోమ్ అంటే
%ఫొటో క్యాప్షన్,2023 అక్టోబర్ 15న ఐతా అల్ షాబ్ గ్రామంలో తెల్ల భాస్వరం దాడి జరిగినట్లు బీబీసీ పరిశీలనలో తేలింది.
ధైరా గ్రామంలో మొదట స్పందించే వైద్య సిబ్బందిలో ఖాలీద్ ఖైతమ్ ఒకరు."మేం ఆ రోజు స్పృహ కోల్పోయిన ప్రజలను ముందు తరలించాం" అని ఆయన చెప్పారు."మిగతా వారిని తరలించేందుకు ప్రయత్నించే సమయంలోనే మా రెస్క్యూ టీమ్‌పై దాడి జరిగింది" అని ఆయన తెలిపారు."మాపైకి వారు షెల్స్ ప్రయోగించారు. మేం చేసే పనిని అడ్డుకోవాలని వారు అనుకున్నారు. లేదా మాపై దాడి ద్వారా అందరిలోనూ భయం పుట్టించాలని చూశారు" అని ఆయన అన్నారుటయర్ ప్రాంతంలోని ఒక ఇటాలియన్ హాస్పిటల్‌కు తొమ్మిది మందిని ఎలా తీసుకెళ్లారో ఖాలీద్ గుర్తుచేసుకున్నారు. ఆ రోజు రక్షించిన వారిలో తన తండ్రి ఇబ్రహీం కూడా ఉన్నారు.65 ఏళ్ల ఇబ్రహీం తీవ్రమైన శ్వాస సమస్యలతో మూడు రోజులపాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. ఆయనను దగ్గరుండి చూసిన డాక్టర్ మొహమ్మద్ ముస్తాఫా.. భాస్వరం దాడులకు బాధితులైన చాలా మందికి చికిత్స అందించారు."మా దగ్గరకు తీవ్రమైన శ్వాస సమస్యలతో బాధితులు వస్తుంటారు. వారికి విపరీతంగా చెమటలు పడుతుంటాయి, వాంతులు అవుతాయి. వారి గుండె కూడా లయ తప్పుతుంది" అని ముస్తాఫా చెప్పారు."వారికి రక్త పరీక్షలు నిర్వహించడంతో భాస్వరం దాడులకు గురైనట్లు నిర్ధారణ అవుతుంది" అని ఆయన వివరించారు.మూడు నెలల తర్వాత మళ్లీ ఇబ్రహీంను కలుసుకునేందుకు వెళ్లాం. అప్పటికీ ఆయన కళ్లు ఇంకా ఎర్రగానే ఉన్నాయి. ఆయన చేతులు, కాళ్లపై చర్మం పైపొరలు ఊడిపోతున్నాయి. ఇదంతా భాస్వరం వల్లే జరుగుతోందని వైద్యులు తనకు చెప్పినట్లు ఆయన వివరించారు."1970ల నుంచి మేం యుద్ధ వాతావరణంలోనే జీవిస్తున్నాం" అని ఆయన చెప్పారు.
"కానీ, ఇలా ముందెప్పుడూ జరగలేదు. ప్రస్తుతం మా ఇళ్లకు పక్కనే పేలుళ్లు జరుగుతున్నాయి" అని ఆయన వివరించారు.ఒక షెల్ తన కారుకు ఆరు మీటర్ల దూరంలోనే పేలిందని ఆయన చెప్పారు. తమ తలపై ఐడీఎఫ్ డ్రోన్లు తిరుగుతూ కనిపిస్తుంటాయని ఆయన తెలిపారు."వారు మమ్మల్ని చూడగలరు. అయినప్పటికీ నిర్లక్ష్యంగా కాల్పులు జరుపుతుంటారు" అని ఇబ్రహీం చెప్పారు.ధైరాలో జరిగిన దాడిని యుద్ధ నేరంగా పరిశోధించాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చెబుతోంది. ఎందుకంటే ఇక్కడ జరిగిన దాడిలో తొమ్మిది మంది పౌరులు గాయపడ్డారు. పౌరుల ఆస్తులపై షెల్స్‌తో దాడి చేశారు.
ప్రజలు ఎక్కువగా జీవించే ప్రాంతాల్లోనూ నిర్లక్ష్యంగా భాస్వరంతో దాడులు చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న విషయాలను ఐడీఎఫ్ దృష్టికి బీబీసీ తీసుకెళ్లింది.
"అయితే, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మినహా ప్రజలు జీవించే ప్రాంతాల్లో ఎప్పుడూ తెల్ల భాస్వరంతో దాడులు చేయకూడదని మాకు మార్గదర్శకాలు ఉన్నాయి. మీరు చెబుతున్న కొన్ని అంశాలు సైనిక రహస్యాల కిందకు వస్తాయి. మేం వాటి గురించి మాట్లాడకూడదు" అని ఐడీఎఫ్ ప్రతినిధి ఒకరు చెప్పారు.
అలీ గ్రామంపై దాడి అనంతరం.. దానిపై ఆన్‌లైన్‌లో కొన్ని కథనాలు వచ్చాయి. మొదట తాము వైట్ పాస్ఫరస్ ఉపయోగించామనే వాదనను ఇజ్రాయెల్ ఆర్మీ ఖండించింది.
అయితే, ఆ తర్వాత యూటర్న్ తీసుకుంది. అంతర్జాతీయ చట్టాలకు లోబడే అక్కడ దాడి చేసినట్లు అంగీకరించింది.క్షేత్రస్థాయిలో లభించిన ఆధారాలను పరిశీలించిన అనంతరం, ధైరాతోపాటు మరో మూడు గ్రామాల్లోనూ గత ఆరు నెలల్లో తెల్ల భాస్వరాన్ని ఉపయోగించినట్లు బీబీసీ ధ్రువీకరించగలిగింది.కాఫర్ కీలాలో రెండు షెల్ భాగాలకు బీబీసీ రసాయన పరీక్షలు నిర్వహించింది. ఇవి రెండూ ప్రజల ఇళ్ల మధ్యే పడ్డాయి. వీటి విశ్లేషణను ప్రముఖ రసాయన శాస్త్రవేత్త నిర్వహించారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఆయన పేరు వెల్లడించడం లేదు.పీపీఈ కిట్‌తోపాటు గ్యాస్ మాస్క్ వేసుకొని ఆ మెటల్ లోపల అతుక్కుని ఉన్న రసాయనాలను ప్రొఫెసర్ విశ్లేషించారు."ఇది 15 మి.మీ. హొవిట్జర్ షెల్ భాగం. దీనిపై ఎం825ఏ1 అనే మార్కింగ్‌ను పరిశీలిస్తే, ఇదొక వైట్ పాస్ఫరస్ పేలుడు పదార్థమని తెలుస్తోంది. దీన్ని అమెరికాలో తయారుచేశారు" అని ఆయన చెప్పారు.షెల్‌లోని మిగిలిన పదార్థాన్ని లైటర్‌తో ఆయన వేడి చేశారు. వెంటనే అది మండిపోయింది."ఇది మండుతున్నప్పుడు మీ బట్టలు, లేదా ఒంటిపై ఉంటే ఏమవుతుందో ఒకసారి ఊహించుకోండి" అని ఆ ప్రొఫెసర్ అన్నారు.30 రోజులు అయినప్పటికీ, ఆ షెల్‌లోని భాస్వరం అవశేషాలు నిప్పు తగిలితే వెంటనే మండుతున్నాయి